నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
ఆదివారం | నవంబర్ 24, 2024 | www.navatelangana.com

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

పట్టణంలోని సోఫీనగర్‌లో శనివారం హ్యాండ్ ఆఫ్ హోప్ అండ్ రెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్‌ను కంటి, దంత, బీపీ తదితర పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో కాలనీవాసులకు పలు రకాల జబ్బులకు పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ వైద్యులు సూదక్క, దయానంద్, రాజు పాల్గొన్నారు.



డీజీపీ చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న సీఐ అశోక్

నవతెలంగాణ-నస్పూర్

తెలంగాణ రాష్ట్ర డిజిపి కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రివార్డ్ మేళాలో మంచిర్యాల రూరల్ సిఐ ఆకుల శనివారం డిజిపి జితేందర్ చేతుల మీదుగా రివార్డ్ అందుకున్నారు. ఆసిఫాబాద్ టౌన్ పిఎస్‌లో పనిచేస్తుండగా గంజాయి సాగు చేస్తూ పట్టిపడిన నిందితులపై కేసు నమోదు చేసి, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, నేర నిరూపణ చేసినందుకుగాను సిఐ రివార్డ్ అందుకున్నారు. గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనబరిచిన సిఐ అశోక్‌ను రామగుండం కమిషనర్ శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి భాస్కర్ అభినందనలు తెలిపారు.



బకాయిలు తక్షణమే విడుదల చేయాలి



నిర్మల్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ రూ.175కోట్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఫసీయోద్దీన్, పోశెట్టి మాట్లాడారు. ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న దోపిడీపై కలెక్టర్ స్పెషల్ కమిటీ వేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థుల బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి తొడసం శంభు పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి



ఉట్నూర్: సిఐటియు జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న అన్నారు. శనివారం మండలంలోని దుకాణాల్లో తిరుగుతూ విరాళాలు సేకరించారు. ఈ నెల 28న బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రం జిల్లా కేంద్రంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. దీనికి సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికులు, సిఐటియు నాయకులు బి.శ్రీనివాస్, పి.రత్నమాల, పి.ముక్తా, పార్వతి, లక్ష్మి సురేష్, రవి పాల్గొన్నారు.

సర్వే వివరాలు తప్పుల్లేకుండా నమోదు చేయాలి

నవతెలంగాణ-ముధోల్

సమగ్ర కుటుంబ సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల నోడల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయంలో శనివారం సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచే సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. మండలంలో సుమారు 12,650 కుటుంబాలకు సంబంధించిన సర్వే పూర్తి చేశామన్నారు. సంబంధిత వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా పొందుపరిచేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్టు వివరించారు. ఆయన వెంట ఎంపీడీవో శివకుమార్ ఉన్నారు.

జీఎం కార్యాలయ బీసీ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ
నస్పూర్

సింగరేణి కాలరీస్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జీఎం కార్యాలయ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. కన్వీనర్ అమర కొండ మహేష్, కో-కన్వీనర్ మెరుగు సంధ్యను నియమించారు. ఈ సందర్భంగా నాయకులు ముస్కె సమ్మయ్య, బి.మారుతి, బద్రి బుచ్చయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం చైతన్య వంతులుగా పనిచేయాలని తెలిపారు. రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని, కమ్యూనిటీ శ్రేయస్సు కోసం కట్టుబడి ఉండాలని అన్నారు. అన్ని వర్గాల బీసీ ఉద్యోగుల భాగస్వామ్యంతో ఐక్యత ప్రదర్శించాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు జి రాంచందర్, సాంబయ్య, సందీప్, బాలయ్య, శ్రీధర్, ఎం శ్రీనివాస్, నాగలక్ష్మి, అఖిల, కల్యాణి, అరుంధతీ, సంధ్య, వాసవి, పూజ, భవాని పాల్గొన్నారు.



బీజేపీ కార్యాలయంలో సంబరాలు

నిర్మల్‌టౌన్ : మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్న గారి భూమయ్య నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మె రాజు, రాచకొండ సాగర్, కోరిపల్లి శ్రావణ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, ఆడెపు సుధాకర్, అల్లం భాస్కర్, శ్రీరామోజు నరేష్, కొండాజి శ్రావణ్, మూడోరపు దిలీప్, భరత్, తోట సత్యనారాయణ, నరసయ్య పాల్గొన్నారు.

ఉట్నూర్ : మహారాష్ట్రలో బీజేపీ ఘనవిజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నాయకులు సంబురాలు చేసుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ దేశంలో బిజెపిపి ఆదరణ ఎప్పటిలాగే కొనసాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బానోత్ జగన్, కొండారి రమేష్, కార్తీక్, శేషేరావు, ధనలాల్, రాజేష్, మాజీ వైస్ ఎంపీపీ బాలాజీ, మాజీ మండల అధ్యక్షులు కందుకూరి రమేష్, గోవింద్, శ్రీరామ్ పాల్గొన్నారు.

గ్రూప్-2 అభ్యర్థులకు ఉచిత ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు

నస్పూర్ : జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ(ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు) యువతకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించబడుతున్న గ్రూప్-2 సర్వీసెస్ పరీక్ష కొరకు 2ఉచిత ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నవంబర్ 29లోగా కలెక్టర్ కార్యాలయంలోని ఎఫ్-5లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మాక్ టెస్టు డిసెంబర్ 2, 3, 9, 10తేదీలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు 8555917862 నంబర్‌లో పని వేళలో సంప్రదించవచ్చని తెలిపారు.

మతలబు ఏంటీ..?

- కొనుగోళ్లలో నెమ్మదించిన ప్రయివేటు వ్యాపారులు
- కొన్ని రోజుల నుంచి పెరిగిన సీసీఐ కొనుగోళ్లు
- ప్రయివేటులో ధర రాక..సీసీఐకే రైతుల మొగ్గు
- తేమ అధికంగా వచ్చిన రైతులకు తీవ్ర నష్టం

పత్తి కొనుగోళ్ల పర్వంలో అనేక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మార్కెట్ ప్రారంభం నుంచి పత్తి ధరను పెంచడంలో వెనుకంజ వేస్తున్న ప్రయివేటు వ్యాపారులు..కొన్ని రోజుల నుంచి పత్తి కొనుగోళ్లను తగ్గిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. తొలినాళ్లలో వందల క్వింటాల్‌లకే పరిమితమైన భారత పత్తి సంస్థ(సీసీఐ) తాజాగా కొనుగోళ్ల జోరును పెంచడం ఆసక్తికరంగా మారుతోంది. ప్రయివేటు వ్యాపారులు ధరను ఏ మాత్రం పెంచకపోవడంతో అనేక మంది రైతులు సీసీఐపై ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో అధికారులు రైతులకు అవగాహన కల్పించడం మూలంగా పత్తిని ఆరబెట్టుకొని తీసుకురావడం..ఈ క్రమంలో 12శాతంలోపు తేమ చూపించడంతో సీసీఐకే విక్రయిస్తున్నారు. దీంతో తేమ 12శాతం దాటిన రైతులు గత్యంతరం లేని పరిస్థితిలో తక్కువ ధరకే ప్రయివేటులో విక్రయించాల్సి రావడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పత్తి కొనుగోళ్లు అనగానే అందరికీ ఆదిలాబాద్ మార్కెట్ గుర్తుకొస్తోంది. అందరి దృష్టి ఈ మార్కెట్‌పైనే ఉంటుంది. ఒడిదొడుకుల మధ్య సాగుతున్న పత్తి కొనుగోళ్ల పర్వం మరికొన్ని రోజుల్లో చివరి అంకానికి చేరుకోనుంది. ఇప్పటికే ఇప్పటికే అనేక మంది రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. క్వింటాల్‌కు ప్రభుత్వ మద్దతు ధర రూ.7521గా నిర్ణయించగా.. ప్రయివేటు వ్యాపారులు మాత్రం రూ.6870గా నిర్ణయించారు. సీసీఐ ధర కంటే ఏకంగా రూ.700 వరకు తక్కువగా కేటాయించడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కొనుగోళ్ల ప్రారంభంలో పత్తిలో 12శాతం కంటే తేమ అధికంగా చూపించడంతో అనేక మంది రైతులు గత్యంతరం లేని పరిస్థితిలో ప్రయివేటు వ్యాపారులకే విక్రయించారు. నిబంధనల మేరకు తేమ ఉన్న రైతుల నుంచి మాత్రమే సీసీఐ కొనుగోలు చేసింది. కానీ మొదట్లో చాలా తక్కువ మందికి ఈ అవకాశం లభించడంతో వారు మాత్రమే ప్రయోజనం పొందారు. మిగితా అనేక మంది రైతులు తక్కువకు విక్రయించడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది.

నెమ్మదించిన కొనుగోళ్లు..!

మార్కెట్ ప్రారంభంలో పత్తిలో తేమ అధికంగా చూపించడంతో కొనుగోలుకు సీసీఐ నిరాకరించగా.. ప్రయివేటు వ్యాపారులు క్వింటాల్‌ల కొద్దీ పత్తిని కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు సీసీఐ 9710 మంది రైతుల నుంచి 20.69లక్షల క్వింటాల్‌ల పత్తిని కొనుగోలు చేయగా.. ప్రయివేటు వ్యాపారులు 15234 మంది నుంచి 30.89లక్షల క్వింటాల్‌లు కొనుగోలు చేసింది. ఈ లెక్క ప్రకారం సీసీఐ కంటే ప్రయివేటు వ్యాపారులే అధికంగా కొనుగోలు చేసినప్పటికీ.. సీసీఐ మాత్రం గతం కంటే చాలా మెరుగుపడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రయివేటు వ్యాపారులకు విక్రయించడం ద్వారా రైతులు నష్టపోతున్న తరుణంలో అధికారులు తేమపై వారికి అవగాహన కల్పించారు. పత్తిని ఆరబెట్టి తీసుకొస్తే పత్తిలో అధిక తేమ ఉండదని.. తద్వారా సీసీఐకి విక్రయించేందుకు వీలుంటుందని సూచించారు. దీంతో అనేక మంది రైతులు ఆరబెట్టి తీసుకురావడం ద్వారా సీసీఐకి విక్రయించారు. దీంతో ప్రయివేటు వ్యాపారులు ఏ మాత్రం ధర పెంచకపోవడం.. కొనుగోళ్లను అంతగా సీరియస్‌గా తీసుకోవడం లేదని తెలుస్తోంది. సీసీఐకి విక్రయించని రైతులు గత్యంతరం లేని పరిస్థితిలో తమకే విక్రయిస్తారనే భావనతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా తేమ అధికంగా చూపిస్తున్న రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోళ్లు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. తేమ విషయంలో సీసీఐ నిబంధనలు పాటిస్తున్న వ్యాపారులు ధర విషయంలో మాత్రం ఎందుకు అనుసరించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క గుజరాత్ రాష్ట్రంలో ప్రభుత్వ మద్దతు ధరతో సమానంగా క్వింటాల్‌కు రూ.7400చొప్పున అక్కడి ప్రయివేటు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. కానీ ఇక్కడ మాత్రం వ్యాపారులు రూ.6900వేల కంటే అధికంగా పెంచడం లేదు. ప్రస్తుత వారం రోజుల నుంచి ఈ ధర కూడా వెచ్చించడం లేదు. కేవలం రూ.6870కే పరిమితం చేస్తున్నారు. తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేసి బయటి ప్రాంతాల్లో విక్రయించడం ద్వారా అధిక ధర పొందేందుకు ఆస్కారం ఉంటుందనే తెలుస్తోంది. సీసీఐ మాదిరిగానే ప్రయివేటు వ్యాపారులు సైతం అదే ధరను కేటాయించి కొనుగోళ్లు చేపడితే అధిక మంది రైతులు ప్రయోజనం పొందేందుకు ఆస్కారం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



గుజరాత్ మాదిరి ధర పెంచాలి : బండి దత్తాత్రి, అఖిలపక్ష రైతు సంఘం నాయకుడు

గుజరాత్‌లో సీసీఐ మాదిరిగానే ప్రయివేటు వ్యాపారులు సైతం క్వింటాల్‌కు రూ.7400వరకు చెల్లించి పత్తి కొనుగోలు చేస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం వ్యాపారులు చాలా తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అక్కడ మాదిరిగానే ఆదిలాబాద్ జిల్లాలోనూ సీసీఐ, ప్రయివేటు వ్యాపారులు ఒకే ధర కేటాయించి కొనుగోలు చేయాలి. తద్వారా రైతులకు కొంత మేరకైనా ప్రయోజనం చేకూరేందుకు అవకాశం ఉంటుంది.



ఎమ్మెల్యే వినోద్ హామీలు మరిచారు : దుర్గం చిన్నయ్య



తాండూర్ : ఎమ్మెల్యే గడ్డం వినోద్ నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను మర్చిపోయారని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. శనివారం బెల్లంపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పథకాల ప్రొసీడింగులను పేరు మార్చి వినియోగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని నెన్నెల బ్రిడ్జి, ముల్కల నుండి బెల్లంపల్లికి గోదావరి నీరు పంపిణీ, తాండూర్ మండలంలో బీటీ రోడ్ల నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలోనే నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బెల్లంపల్లిలో కూరగాయల మార్కెట్ నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బెల్లంపల్లిలో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి కృషి చేస్తానని, పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజ్‌గా అప్‌గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. నేటికీ ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చలేదన్నారు. బెల్లంపల్లిలో పలు సమస్యలు రాజ్యమేలుతున్న ఎమ్మెల్యే పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 350 ఎకరాలలో చేపట్టిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కాంగ్రెస్ ప్రభుత్వం పరిధిలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. వంద పడకల ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరతను ఎమ్మెల్యే తీర్చలేకపోయారని తెలిపారు. పట్టణంలో మంచినీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని పేర్కొన్నారు.

పోలీసుల 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ ప్రాక్టీస్



నవతెలంగాణ-తాండూర్

అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయడం, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, 144, 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలనే అంశంపై బెల్లంపల్లి పోలీసులు మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి సీఐలు, ఆర్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఆర్ఐ వామన మూర్తి, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ సబ్ డివిజన్ ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు ప్రవీణ్, సరిత, ఏఆర్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలి

ముథోల్ : విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని డిఐఈవో పరుశురాం అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఒకేషనల్ విద్యార్థులకు జరుగుతున్న ఆన్‌జాబ్ ట్రైనింగ్‌ను పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టికతో పాటు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వచ్చినట్లయితే అధ్యాపకులు బోధిస్తున్న పాఠ్యాంశాలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

కేసీఆర్ చిత్ర యూనిట్ సందడి



నవతెలంగాణ-ఖానాపూర్

కేసీఆర్(కేశవ చంద్ర రమావత్) చిత్రాన్ని ప్రజలందరూ ఆదరించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. శనివారం గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్, రాకింగ్ రాకేశ్ నిర్మించిన కేశవ చంద్ర రమావత్ చిత్ర యూనిట్ పట్టణంలో సందడి చేసింది. వీరికి క్యాంపు కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిత్ర యూనిట్ సభ్యులు భూక్యా జాన్సన్ నాయక్‌ను సత్కరించారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. ఈ చిత్రం తెలంగాణ గడ్డకు, కేసీఆర్‌కు అంకితమన్నారు. చిత్ర హీరో రాకింగ్ రాకేశ్, అనన్య కృష్ణన్ జంటగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని నవంబర్ 22న విడుదల చేశామని హీరో రాకేష్ తెలిపారు. చక్కగా రూపొందిన ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కెసిఆర్‌ను ఎంతగానో అభిమానించే ప్రేక్షకులున్నారని, తప్పక ఆదరిస్తారని అభిప్రాయపడ్డారు. కల్వకుంట్ల నారాయణ, రాజ్ గంగన్న, కొక్కుల ప్రదీప్, అబ్దుల్ ఖలీల్, వాల్ సింగ్, సిరిగరపు లింగన్న, గౌరీకర్ రాజు, కారింగుల సుమన్, తోట సుమిత్, కొక్కుల శేఖర్, ప్రణీత్, పడిగల శేఖర్, ధర్మరాజు పలువురు నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దుకాణదారులు సీసీ కెమెరాలను అమర్చుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

దుకాణదారులు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ అన్నారు. శనివారం ఎస్ఐ సంతోష్‌తో కలిసి శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియాలోని దుకాణదారులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దుకాణాలకు ఎదురుగా రోడ్ మీద వాహనాలు నిలపడం ద్వారా వచ్చి పోయే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. వారికి ఇబ్బందులు ఎదురవకుండా వాహనాలను నిలుపుకోవాలని, ప్రతి షాప్‌లో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు అమర్చుకోవడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. వాహనాలను ఇష్టారీతిన నిలిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కుక్క దాడిలో 24 గొర్రె పిల్లలు మృతి

నవతెలంగాణ-బైంసా



మండలంలోని ఇలేగాం గ్రామంలో కుక్క దాడిలో 24 గొర్రెలు మృతి చెందాయి. కాపరులు గొర్రె పిల్లలను ఇంటివద్ద ఉంచి వెళ్లడంతో కుక్క దాడి చేసి ఏకంగా 24 పిల్లలను చంపేసింది. గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు చౌలా గజ్జరామ్, చౌలా సాయికి భారీగా నష్టం జరిగింది. ఊర కుక్క మెడ భాగాన్ని కరవడంతో రక్త స్రావం జరిగి గొర్రె పిల్లలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో గొర్రెల కాపరులు కంట నీరు పెట్టుకున్నారు.

టీకాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-జైపూర్

చంటి పిల్లలకు టీకాలు వేయించాల్సిన తీరుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరముందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ సూచించారు. కుందారం ఆరోగ్య కేంద్రంతో పాటు టేకుమట్ల గ్రామాన్ని శనివారం సందర్శించి గ్రామంలో కొనసాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొనే ముందు కోల్డ్ చైన్ సిస్టం, వ్యాక్సిన్ క్యారియర్లలో ఐస్ ప్యాకులు, వ్యాక్సిన్ సరి చూసుకోవాలని సూచించారు. పిల్లల డ్యూ లిస్టు అందుబాటులో ఉండాలని, ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో టీకాల కార్యక్రమానికి సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కుందారం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఐఈసీ ఏర్పాటు చేసుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో వ్యర్థాలు లేకుండా జాగ్రత్తపడాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావ్య, సత్యనారాయణ, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటసాయి పాల్గొన్నారు.

కోర్టు పునర్నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా జడ్జి



లక్సెట్టిపేట : పట్టణంలో కోర్టు పునర్నిర్మాణ పనులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. కోర్టు ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజలకు అందుతున్న సేవలు ఎంతో అమూల్యమైనవని న్యాయవాదులతో పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ కట్టుబాట్ల గురించి యువ న్యాయవాదులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న కోర్టు విలువను పెంచాల్సిన గురుతర బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం కోర్టు పనులు జరుగుతున్న పరిసరాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంట జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్, ఏజీపీ వేల్పుల సత్యం, న్యాయవాదులు కోమిరెడ్డి సత్తన్న, సత్యనారాయణ, సురేందర్, రాజేశ్వర్, ఉమారాణి, సజని, శివశంకర్, తాజొద్దీన్, గణేష్, ఆర్అండ్‌బీ డీఈ, ఏఈ, కోర్టు సిబ్బంది ఉన్నారు.

ఆధార్‌ను పాన్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలి

నస్పూర్ : సింగరేణి ఉద్యోగులు ఆధార్ కార్డును పాన్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని డీజీఎం పర్సనల్ అరవిందరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ నిబంధనల అనుసారం ప్రతి ఉద్యోగి తమ పాన్ కార్డుతో ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు శ్రీరాంపూర్ ఏరియాలో సుమారు 350 మంది ఉద్యోగులు తమ పాన్ కార్డుతో ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోలేదని పేర్కొన్నారు. అనుసందానం చేసుకోకపోతే ఆదాయ పన్ను శాఖ వేసే జరిమానాకు బాధ్యులు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులను కేటాయించాలి

నవతెలంగాణ-తాంసి

మండలంలోని పొన్నారి ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, పాఠశాలకు ఉపాధ్యాయున్ని కేటాయించాలని శనివారం గ్రామానికి చెందిన పలువురు డీఈఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ అశోక్, గ్రామస్తులు రఘు, రమణ, చంద్రన్న, లక్ష్మిపతి ఉన్నారు.



బీఎల్‌పీ జిల్లా కన్వీనర్‌గా సీహెచ్ కళ నియామకం

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

బహుజన లెఫ్ట్ పార్టీ నిర్మల్ జిల్లా కన్వీనర్‌గా సీహెచ్ కళను నియమించినట్టు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ తెలిపారు. నిర్మల్ మండలంలో వెంకటపూర్‌లో జరిగిన జిల్లా జోనల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 93శాతం ఉన్న బహుజనుల రాజ్యాధికారం లక్ష్యంగా పని చేస్తున్న బహుజన లెఫ్ట్ పార్టీని బలోపేతం చేయాలని దండి వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బని లత పాల్గొన్నారు. అనంతరం జిల్లా కమిటీని నియమించారు. కమిటి సభ్యులుగా చాట్ల పోశవ్వ, మనూక్ ఖానాపూర్ మండలం, పల్లపు రమేష్ తానూర్ మండలం, జాదవ్ శాంతి నిర్మల్, కర్పె వనమాల నిర్మల్, కవితా ఖానాపూర్, శిరీష్ ఖానాపూర్, కుమ్మరి కుంట ఆనంద్, కుమ్మరి కుంట జోసెఫ్, తాటి పాముల భూమేష్‌లను నియమించినట్టు దండి వెంకట్ తెలిపారు.

బాధిత కుటుంబానికి మోహన్‌రావు పటేల్ ట్రస్ట్ చేయూత



నవతెలంగాణ-కుభీర్

ఇటీవల మండల కేంద్రానికి చెందిన బొడ్డు యశోదబాయి వ్యవసాయ క్షేత్రంలో పాము కాటు వేయడంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మోహన్‌రావు పటేల్ ఆయన ట్రస్ట్ ద్వారా శనివారం రూ.10వేలు అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా దురదృష్ట వత్తుగా ఏదైనా కారణాల వల నష్టపోయిన నిరుపేద కుటుంబాలకు మోహన్‌రావు పటేల్ ట్రస్ట్ ఎల్లపుడు ముందుంటుందని అన్నారు. అదే విధంగా గ్రామానికి చెందిన తోకల రమేష్ బోను క్యాన్సర్‌తో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారి వెంట సుభాష్ పటేల్ పుప్పాల లింగం, బొట్టు నారాయణ, శేఖర్, విశ్వనాథ్, ప్రవీణ్ ఉన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ జాబితాను సరిచూసుకోవాలి



నవతెలంగాణ-తాంసి

గ్రాడ్యుయేట్ టీచర్ ఎమ్మెల్సీ ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు సరిచూసుకోవాలని తహసీల్దార్ గణేష్ జాదవ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 44తో పాటు స్థానిక తహసీల్దార్ కార్యాలయ నోటీస్ బోర్డ్‌పై ఓటరు జాబితాను అంటించడం జరిగిందన్నారు. ఓటర్లు జాబితాను సరిచూసుకొని జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లిన మార్పులు చేర్పులు చేసుకొనే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ ఉన్నారు.

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని డాక్టర్ సర్ఫరాజ్ అన్నారు. శనివారం అసోధ, బొప్పాపూర్ గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పిప్పల్‌ధరి సబ్ సెంటర్‌లోని అసోద, బొప్పాపూర్ గ్రామాలలోని గర్భిణీలకు డా.సర్ఫరాజ్ వైద్యపరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు, నిర్వహించి రక్త హీనతతో ఉన్న మహిళలకు ఐరన్ ఇంజక్షన్, అవసరం ఉన్నవారికి అంకోలి, లేదా ఇంద్రవెల్లి ఆస్పత్రికి వెళ్లి ఐరన్ ఇంజక్షన్ వేయించుకోవాలని తెలిపారు. ఆకు కూరలు, కూరగాయలు తిని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకోవాలని చెప్పి సరైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు మరప ముయ్యాల మోతి, పవర్ ప్రేమ్‌సింగ్, ఆశాకార్యకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

వైద్యుల సూచన మేరకు యాంటిబయోటిక్స్ వాడాలి

- పట్టణంలో అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వైద్యుల సూచనల మేరకు యాంటిబయోటిక్స్ మందులను వాడాలని రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. శనివారం రిమ్స్ నుంచి ఇందిరా ప్రియదర్శి స్టేడియం వరకు అవగాహన ర్యాలీ చేపట్టారు. యాంటిబైటిక్ అతిగా వాడటం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ కలెక్టర్ చౌక్ మీదుగా ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు ర్యాలీ సాగింది. అక్కడి నుంచి తిరిగి రిమ్స్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ యాంటిబైటిక్ మందులు ఎక్కుగా వాడితే దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. వైద్యుల సూచనలు లేకుండా వాటిని వినియోగించొద్దని సూచించారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించేలా తాము ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ప్రతి చిన్న జలుబుకు యాంటిబైటిక్‌ను సొంత నిర్ణయం మేరకు తీసుకోవద్దని, వైద్యులను సంప్రదించిన తరువాతే డోసు ప్రకారం తీసుకోవాలన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జైనథ్

మండల కేంద్రంలో శనివారం టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభ నిర్వహించి, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎస్ చిన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా చందా విఠల్ ఎన్నికయ్యారు.





ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు టి.సూర్య కుమార్, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అశోక్ వ్యవహరించారు.

ప్రారంభోత్సవ సభను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్



నవతెలంగాణ-ఇచ్చోడ

బాసెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్ర ప్రారంభోత్సవ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ బహిరంగ సభ పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ కార్మిక పోరాటాల సారథి, ఐక్య ఉద్యమాలవారధి కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యాలయం ప్రారంభమనేది జిల్లా కార్మిక వర్గానికి పండుగలాంటిదని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యాలయం ప్రభుత్వాల కార్మిక ప్రజాకర్షక వ్యతిరేక విధానాలపైన పోరాడే వారికి కేంద్రంగా పనిచేస్తుందన్నారు. భవిష్యత్తు జిల్లా కార్మికవర్గ ఉద్యమాలకు వేదికగా నిలబడుతుందని అన్నారు. ప్రారంభోత్సవ సభకు కార్మికులు, ప్రజలు, కర్షకులు ఆదివాసులు కార్మిక ఉద్యమ శ్రేయోభిలాషులు వేలాది సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకరత్, మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, సీఐటీయూ అఖిలభారత కోశాధికారి ఎం. సాయిబాబు, సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పవార్ జితేందర్, హమాలీ యూనియన్ అధ్యక్షులు సుభాష్, ఉపాధ్యక్షులు సిరిసిల్ల భూమయ్య, కార్మిక సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

అంగన్‌వాడీల్లోని చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాయిడివాడలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అంగన్‌వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్‌వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. చిన్నారులకు అంగన్‌వాడి కేంద్రంలో స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రపరచాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని తెలిపారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి, పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువు ఇతర వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యవంతమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ నాగమణి, తహసీల్దార్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తామని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవనంలో నిర్వహించిన తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా శాఖ ఎన్నికలకు ఆయన హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గాన్ని ఆయన సత్కరించి అభినందించారు. నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బదిలీలు, పదోన్నతులు, నూతన నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయం నుంచి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిసెంబర్ నెలలో పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హామీ ఇచ్చారని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ ప్రక్రియతోనే పెండింగ్ డీఏల విడుదల జాప్యం అయిందని అన్నారు. నూతన సంవత్సరం ప్రారంభమైన తర్వాత అన్ని సంఘాలను కలుపుకొని జేఏసీ ఆధ్వర్యంలో మరో మారు ప్రభుత్వానికి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం ఒక శాతం మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యాయని, మిగతావి అలాగే పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. 317 ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన బిల్లులను పెండింగ్‌లో పెట్టవద్దని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను అన్నింటినీ విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటించి ఆందోళనకు దిగుతామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన ఆదిలాబాద్ జిల్లా కార్యవర్గం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు చిత్త శుద్ధితో కృషి చేయాలని, టీజీఓ సంఘ భవన ఏర్పాటుకు కృషి చేయాలని ఉద్యోగస్తులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు ప్రయత్నించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు శ్యామ్, దీపారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రామారావు, జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రాజేందర్ దేశ్‌పాండే, నూతన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్,

డాక్టర్ రామారావు, టీఎన్జీఓ అధ్యక్షులు సంద అశోక్, ఎన్నికల అధికారి ముజఫర్ హుస్సేన్, కోశాధికారి రోడ్డ శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు ప్రవీణ్, ఉపాధ్యక్షులు వామన్‌రావు, సంయుక్త కార్యదర్శి అనిల్, భగత్ రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, మంచిర్యాల టీజీఓ అధ్యక్షులు వనజా రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులు ఎగిదేలా నైపుణ్యాలను ప్రదర్శించాలి

- క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభించిన జోగు రామన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గల్లీ నుంచి రంజీ ట్రోఫీ వరకు క్రీడకారులు ఎగిదేలా నైపుణ్యాలను ప్రదర్శించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ క్రికెట్ లీగ్ సెషన్ 13 పోటీలను డైట్ మైదానంలో నిర్వహిస్తున్నారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి ఉత్సహపరిచారు. తొలి మ్యాచ్ ఎలెవన్ స్టార్, టీఎంసీసీ జట్ల మధ్య జరిగింది. ముందుగా ఇటీవల మృతి చెందిన క్రీడకారులు సాగర్, చిన్ని చిత్రపటాలకు పుష్పాంజలి సమర్పించారు. వారి ఆత్మకు శాంతిచేకురాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తించాడానికి ఇలాంటి పోటీలు వేధికలవుతాయన్నారు. 49 రోజుల పాటు కొనసాగే ఏసీఎల్‌లో 20 జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఇలాంటి వేదిక నుంచే పట్టణానికి చెందిన హిమతేజ హైదరాబాద్ క్రికెట్ క్లబ్ నుంచి రంజీ ట్రోఫీలకు ఆడుతున్నారని తెలిపారు. అదే విధంగా మంచి క్రీడాకారులైన సాగర్, చిన్నిలను కోల్పోవడం బాధకారమన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ క్రీడాకారులు రాణించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రహ్లాద్, సాజిదొద్దిన్, పరమేశ్వర్, పండ్ల శ్రీను, జగదీష్, ఏసీఎల్ అధ్యక్షుడు అయ్యూబ్, సభ్యులు అఫ్సర్, అద్నాన్, శేఖర్, జమీర్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర చట్టం చేయాలి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు డిమాండ్



నవతెలంగాణ-కుభీర్

రైతులు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.రాజు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరిగే ప్రజా, రైతు, కార్మిక నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని శనివారం కుభీర్ మండల కేంద్రంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 13 నెలల ఢిల్లీ రైతు దిగ్బంధనం ముగింపు సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన లిఖితపూర్వక హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు తాము కష్టపడి పండించిన పంటలకు మాత్రమే గిట్టుబాటు ధర అడుగుతున్నారని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ భైంసా డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

బాసర ఆర్జీయూకేటీలో వాకథాన్



నవతెలంగాణ-ముథోల్

బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థులతో కలిసి వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ గోవర్ధన్, ఎస్పీ జానకి షర్మిల వాకథాన్ నిర్వహించారు. ఆర్జీయూకేటీని ఎస్పీ దత్తత తీసుకున్న నేపథ్యంలో విద్యార్థులతో శనివారం ఉదయం ట్రిపుల్ ఐటీలోని శాతవాహన గ్రౌండ్ నుంచి ఎకో పార్క్ వరకు మార్నింగ్ వాక్ నిర్వహించారు. తప్పనిసారిగా విద్యార్థులు ఉదయం పూట వాకింగ్, రన్నింగ్ చేయాలని వారు సూచించారు. ఆరోగ్యం మహాభాగ్యమని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం కరమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధికారులు, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం విరాళాలు సేకరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ప్రయివేట్ కిరాణా షాపులు తిరుగుతూ స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న మాట్లాడుతూ ఈనెల 28న కేంద్రంలో బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్ర భవనాన్ని మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకరత్ చేతుల మీదుగా ప్రారంభించబడుతుందన్నారు. స్వచ్ఛందంగా విరాళాలు అందజేసిన వారితో పాటు అభిమానులు శ్రేయోభిలాషులు, కార్మికులు, రైతులు, యువత కార్యక్రమానికి హాజరుకావాలని మండల ప్రజలను కోరారు. భవన నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. విరాళాల సేకరణలో మంజుల, రమ, దేవుబాయి, అడెల్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.3.58 కోట్ల వ్యయంతో మినీ స్టేడియం



నవతెలంగాణ-జైనథ్

క్రీడల అభివృద్ధి కోసం మండల కేంద్రంలో ఎన్నో ఏండ్ల నుంచి ప్రతిపాదనలో ఉన్న మినీ స్టేడియం నిర్మాణానికి రూ.3.58 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శనివారం స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. యువత, విద్యార్థులు ఎక్కువగా ఆసక్తి చూపే వాలీబాల్ క్రికెట్‌తో పాటు అథ్లెటిక్ ట్రాక్ షాపింగ్ కాంప్లెక్స్ తదితర నిర్మాణాలు స్టేడియంలో చేపడతారని ఆయన తెలిపారు. క్రీడల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖేలో ఇండియా పథకం కింద ఆదిలాబాద్ స్టేడియంలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని క్రీడల్లో నైపుణ్యత సాధించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు. అధికారులు సైతం రెండు రోజుల్లో పనులు ప్రారంభించి గడువులోగా పూర్తి చేసి క్రీడాకారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాందాస్, రాకేష్‌రెడ్డి, సత్యనారాయణ, ప్రతాప్, రమేష్, విశాల్, పోతరాజు, రమేష్, సాయి, అశోక్, సుభాష్ పాల్గొన్నారు.

ఆయుష్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-కౌటాల



ఆయుష్ హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను మండలంలోని గురుపేట్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆయుష్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ ఎం.సందీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య మాట్లాడుతూ యోగా శిక్షణ పూర్తిగా ఉచితంగా ఉంటుందన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయుష్ యోగ శిక్షకులు దాసరి వినోద్, మహిళ శిక్షకురాలు ఎం.రోజా, ఆఫీస్ సబార్డినేట్ శ్రీనివాస్, యోగా గురువు దౌలత్, సాధకులు మల్లగౌడ్, తిరుపతి గౌడ్, సాయి గౌడ్, పాల్గొన్నారు.

మొదలైన కుటుంబ సర్వే ఆన్‌లైన్ డాటా ఎంట్రీ

నవతెలంగాణ-వాంకిడి



మండలంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీ చేస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌ల ద్వారా వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన కుటుంబ వివరాలను ఎప్పటికప్పుడు రోజువారీగా కలెక్టర్ కార్యాలయానికి రిపోర్ట్‌ను పంపించనున్నారు. ఆన్‌లైన్ డాటా ఎంట్రీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.ప్రవీణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి జావీద్ పర్యవేక్షణలో కొనసాగుతుంది.

ఘనంగా ప్రజా పాలన విజయోత్సవం

- కళాకారుల ఆటాపాట
- అభివృద్ధిని ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో వచ్చే నెల 7 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని తాటియ గార్డెన్‌లో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధ్యక్షతన 80 మంది కళాకారులతో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిన హామీలను కలెక్టర్ ఆవిష్కరించారు. డీపీఆర్‌ఓ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులు చేసిన నృత్యాలు పాడిన పాటలు అందరిని అలరించాయి. కళాకారులు వివిధ రకాల వేషధారణలతో కనిపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు తీరును పాటల, కథల, నృత్యాల రూపంలో కళ్ళకు కట్టినట్లు చూపెట్టారు. కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో జిల్లాలో 54 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యం వినియోగించుకున్నారని, గృహ జ్యోతి పథకంలో 72 వేల జీరో బిల్లులు ఇచ్చినట్లు తెలిపారు. రైతు రుణమాఫీలో భాగంగా 48 వేల మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ప్రజా పాలనలో భాగంగా జిల్లాలోని అర్జీదారుల వద్ద నుండి 1,45,000 అర్జీలు స్వీకరించినట్లు వివరించారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ద్వారా జిల్లాలో 75000 లబ్ధి పొందుతున్నారని, గడిచిన 11 నెలల్లో జిల్లాలో 129 నర్సు, 275 ఉపాధ్యాయ, 151 కానిస్టేబుల్, గ్రూప్ 4 ద్వారా 78 పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

26న దేశవ్యాప్త ధర్నాను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్



నవతెలంగాణ-సిర్పూర్(టి)

కేంద్రంలోని బీజేపీ సర్కార్ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న నిర్వహించే దేశ వ్యాప్త ధర్నాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదన్నారు. గతంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో రూ.18వేల వేతనం, ఇతర సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. గత ప్రభుత్వం కంటే మేరుగైన పాలన ప్రజలకు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. అంగన్‌వాడీడీ టీచర్స్, హెల్పర్స్‌కు కట్టుకునే యూనిఫామ్ సెలక్షన్‌తో పాటు కేంద్రాల్లో క్రచ్ కేంద్రాల ఏర్పాటును టీచర్లు స్వాగతించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిందని, ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. నాణ్యమైన సార్వత్రిక విద్యను అందించడం జాతీయ విద్యా విధానం 2022చట్టాన్ని రద్దు చేయాలని, 4 లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని డిమాండ్‌తో దేశ వ్యాప్తంగా ఈనెల 26న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా అదే రోజు కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు సహారా బేగం, కుమారి, అర్చన, పుష్ప పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌ఎస్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు



కాగజ్‌నగర్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలను శనివారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కోసిని పంచాయతీ పరిధిలో ఉన్న ఆయన నివాసం వద్ద ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్వయంగా రక్తదానం చేశారు. ముందుగా అభిమానులు, పార్టీ నాయకుల సమక్షంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ఎస్పీ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా రన్, హెల్త్ క్యాంప్‌లు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం ఎంతో మంది తలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రాణం పోస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేసిన వారికి ఆర్ఎస్పీ సర్టిఫికెట్‌లు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఆర్ఎస్పీ అభిమానులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సిర్పూర్ ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో ఆ పార్టీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన జాతి కోసం డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమాజంలో అణగదొక్కబడుతున్న ప్రజలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని లక్ష్యాన్ని ఏర్పరచుకొని రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సేవలను గుర్తించి ఆదరించాలని భవిష్యత్తులో ప్రజలు ఇలాగే ఆదరించాలని వారి కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అస్లాంబీన్ అబ్దుల్లా, సీనియర్ నాయకుడు షేక్ చాన్, మండల కోకన్వీనర్ లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఎలుములే నందాజీ, బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులు అజ్మీర రవి పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.ప్రవీణ్ కుమార్(ఆర్ఎస్పీ) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి కేక్‌కట్ చేసి ఒకరినోకరు తినిపించుకుంటు ఆర్ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాజామైనుద్దీన్, రాజలింగు, సారయ్య పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండలం డబ్బా, భారెగూడ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గుర్లె విలాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ లెండుగురే సావిత్రి, రాజారాం, నాయకులు నీకోడే పాపయ్య, వడాయి శ్రీనివాస్, గుర్లె అశోక్, బొర్లె పురుషోత్తం పాల్గొన్నారు.



సిర్పూర్(టి)



బెజ్జూర్

చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- డీటీడీఓ రమాదేవి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గిరిజన సంక్షేమ శాఖా ఉపసంచాలకులు(డీటీడీఓ) ఆర్.రమాదేవి సూచించారు. జిల్లా కేంద్రాల్లోని బాలుర ఆశ్రమ పాఠశాలలో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు వసతి గృహ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహలలో నాణ్యమైన భోజనం అందించాలని, ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు వసతి గృహ అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలన్నారు. వసతి గృహాల్లో ఉండటం వల్ల విద్యార్థులకు చదువు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. పదవ తరగతిలో వంద శాతం ఉతీర్ణత సాధించాలన్నారు. వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలుచేయాలని, జీసీసీ నుండి వచ్చే సరుకులు నాణ్యమైనవి ఉంటేనే తీసుకోవాలని లేకుంటే తీసుకోవద్దని ఆదేశించారు. నిర్దేశించిన సమయంలో సిలబస్ పూర్తి చేయాలని, వంటశాలలు పరిశుభ్రంగా



ఉంచాలన్నారు. ఈ సమావేశంలో పీఎంఆర్సీ, ఏసీఎంఓ పుర్క ఉద్దవ్, జిల్లా క్రీడల అధికారి మీనారెడ్డి, జీసీడీఓ శకుంతల, కాగజ్‌నగర్, జైనూర్, ఆసిఫాబాద్ ఏటీడీఓలు ఖమర్ హుసేన్, శ్రీనివాస్, చిరంజీవి పాల్గొన్నారు.

విద్యార్థి శైలజ ఆరోగ్యం క్షీణించడనికి అధికారులే కారణం

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో గత నెల 29న ఫుడ్ పాయిజన్ జరిగి దాదాపు 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, ఇందులో విద్యార్థి శైలజ ఆరోగ్యం క్షీణించడానికి అధికారులే కారణమని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆరోగ్య పరిస్థితిని పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థికి అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 15 రోజులైనా విద్యార్థి కోలుకోవడం లేదని విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులు మా కూతురు ఆరోగ్యం క్షీణించడనికి అక్కడి సిబ్బందే కారణమన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిన రోజు రాత్రంతా పాఠశాలలో విద్యార్థి వాంతులు చేసుకున్న అక్కడి సిబ్బంది పట్టించుకోలేదని, మేము ప్రయివేట్ ఆస్పత్రిలో చూపించి దాదాపు రూ. లక్ష ఖర్చు చేశామన్నారు. తీరా విద్యార్థి ఆరోగ్యం విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తీసుకువచ్చామన్నారు. అయితే నేటికీ 15 రోజులైనా విద్యార్థి ఆరోగ్యంపై ఎలాంటి మార్పు లేదన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శైలజ విద్యార్థికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందేలా జిల్లా ఇన్‌చార్జి మంత్రి చొరవ తీసుకోవాలన్నారు. కలిసిన వారిలో టీపీవీఎస్ రాష్ట కార్యదర్శి తనీష్ ఉన్నారు.

నూతన ఎస్సైకి సన్మానం



నవతెలంగాణ-బెజ్జూర్

బెజ్జూర్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు భూస శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారామ్, యూత్ అధ్యక్షులు హకీమ్, కాంగ్రెస్ నాయకులు హనుమంతు, బాబాజీ పాల్గొన్నారు.

రిటైర్డ్ సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి సంస్థలో 2023-24 ఆర్థిక సంవత్సరం, ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్(దీపావళి బోనస్) నిధులు విడుదల చేస్తున్నామని సీఎండీ ఎన్.బలరాం తెలిపారు. ఈనెల 27న వారి ఖాతాల్లో బోనస్ జమ అవుతాయన్నారు. రిటైర్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్టంగా రూ.93,750 చొప్పున మొత్తం రూ.18 కోట్ల 27 లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి ఏర్పాట్లు చేయాలని ఆర్థిక సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

జాతీయ స్థాయి పోటీలకు గ్రామీణ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని మొగడ్ దగడ్ గ్రామానికి చెందిన కోసంకర్ మారుతి, ప్రఫుల దంపతుల కుమారుడు హోంరాజ్ జాతీయ పోటీకు ఎంపికయ్యాడు. ఈ నెల 26 నుండి 30 వరకు ఉత్తర్ ప్రదేశ్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పరుగు పందెం పోటీలకు రాష్టం నుండి ఎంపిక కావడం పట్ల మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హోంరాజ్ కరీంనగర్‌లోని సైనిక్ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కొడుకు జాతీయ స్థాయిలో ఎంపిక పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

27న లోక్ అదాలత్ సమన్వయ సమావేశం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

డిసెంబర్ 14న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని ఈనెల 27న సాయంత్రం ఐదు గంటలకు కోర్టు భవనంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా జడ్జీ ఎంవీ.రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్వకేట్లు, పోలీస్ సిబ్బంది హాజరు కావాలని సూచించారు.

జిల్లా కేంద్రంలో బీజేపీ సంబరాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సరిపడిన సంఖ్య దాటిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మల్లికార్జున్ మాట్లాడుతూ దేశం దృష్టి ఆకర్షించిన మహారాష్ట్ర ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ప్రతిపక్ష పార్టీలను బీజేపీ చిత్తు చేసిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి జయరాజ్, వైస్ ఎంపీపీ మంగ పెంటయ్య, నాయకులు ప్రసాద్ గౌడ్, వెంకన్న, పోసన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

రెబ్బెన : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంతో పాటు గోలేటిలో సంబరాలు జరుపుకున్నారు. ముందుగా ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ, పార్లమెంట్ కోకన్వీనర్ కొలిపాక కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు గుల్బర్ చక్రపాణి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి జిల్లా కార్యవర్గ సభ్యులు రాసకొండ రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శులు చేపూరి నవీన్ గౌడ్, జగన్నాథ, ఓదెలు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, ఎర్ర రాజేష్ పాల్గొన్నారు.

బెజ్జూర్ : మహారాష్ట్రలో ఎన్డీప గెలవడంపై మండల కేంద్రంలో శనివారం బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాలకృష్ణ, నాయకులు సామల తిరుపతి, దిగంబర్, శ్యాంసుందర్, రాజారాం, కుమ్మరి తిరుపతి, మోహన్ పాల్గొన్నారు.

అర్హుల పేర్లను ఓటరు జాబితాలో చేర్చాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

అర్హుల పేర్లను ఓటరు జాబితాలో చేర్చాలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా బూత్ లెవల్ అధికారులకు సూచించారు. శనివారం ఆమె మండలంలోని నజ్రుల్‌నగర్ నెం. 12తో పాటు గన్నారం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఓటరు జాబితాలను పరిశీలించారు. ఫారం-6 ద్వారా అర్హుల పేర్ల నమోదు, ఫారం-7 ద్వారా మరణించిన వారి పేర్ల తొలగింపు, ఫారం-8 ద్వారా మార్పుల చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ కిరణ్ ఉన్నారు.

జ్యోతిబాపూలే గురుకులం తనిఖీ

కాగజ్‌నగర్ మండలం గన్నారంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు కళాశాలను శనివారం సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులతో పాటు విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.

గూడెంలో ట్రాఫిక్ అంతరాయం



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలం గూడెం గ్రామంలోని అంతర్ రాష్ట్ర ప్రాణహిత బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ భారీగా అంతరాయం ఏర్పాడింది. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడడంతో శ్రీనిధి మద్యం దుకాణం ముందు ట్రాఫిక్ జామ్ అయింది. మద్యం దుకాణానికి మహారాష్ట్ర నుంచి మద్యం తాగడానికి వచ్చిన ప్రజల వాహనాలతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రతిరోజు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ద్విచక్ర వాహనంపై ఈ దారి గుండా కుటుంబ సభ్యులతో వెళ్లలేని పరిస్థితి ఉందని ప్రయాణికులు అంటున్నారు. అధికారులు చొరవ తీసుకొని సమస్య లేకుండా చూడాలని కోరుతున్నారు.

పోటీల్లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో సత్తాచాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. గెలుపొందిన వారిలో పెయింటింగ్‌లో ప్రథమ స్థానం మణికంఠ పొందగా, వ్యాసరచన సీనియర్ విభాగంలో మొదటి బహుమతి వరప్రసాద్, ద్వితీయ బహుమతి నగేష్, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి సంజయ్, ద్వితీయ బహుమతి శివ చైతన్య, తృతీయ బహుమతి వినయ్ పొందారు. ఈ బహుమతి ప్రధాన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం, ఆర్ట్ ఉపాధ్యాయులు దేవాజి, లైబ్రరీ ఉపాధ్యాయులు ఉదయకిరణ్, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్, రాజేంద్ర ప్రసాద్, కోసరి మహేష్, రాజన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-దహెగాం

మండలంలోని కొంచవెల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శ్రీసత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం పాలాభిషేకం, సుప్రభాత సేవ, నగర సంకీర్తన, ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి సభ్యులు నికాడి మహేష్ తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సత్యసాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి జెండాను ఎగరవేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు పాలకుర్తి నరసింహులు, కారంపెల్లి మల్లేష్, నాగేష్, సంతోష్, రాచర్ల సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

రైతులకు చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని నంబాల గ్రామంలో మండల రైతులకు లక్షెట్టిపేట కోర్టు ఆధ్వర్యంలో శనివారం జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అసదుల్లా షరీఫ్ రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ సంబంధిత సమస్యల పైన యువత కర్తవ్యాలు సమాజంలో యువత పాత్ర గురించి గృహహింస పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. చిన్నచిన్న తగాదాలతో తమ సమయాన్ని వృథా చేసుకోకుండా పోలీస్‌స్టేషన్‌లో కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. చిన్న చిన్న సమస్యలు గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, ఎస్ఐ ఉదయ్ కిరణ్, ఏజీపీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్, ఏఈఓ అర్చన, సెక్రటరీ రమేష్, మాజీ సర్పంచ్ గోపతి పుష్పలత, యూత్ అధ్యక్షుడు గోపతి రాకేష్, న్యాయవాదులు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంచడమే లక్ష్యం

నవతెలంగాణ-భీమనపల్లి

విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించడమే లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య అన్నారు. శనివారం నీల్వాయి మండల పరిషత్ పాఠశాలలో రూమ్‌టురీడ్ ఇండియా ట్రస్ట్ యుఎస్ఏఐడీ సహకారం, ఎస్ఇఆర్ఐ, ఎఫ్ఎల్ఎస్‌కు అనుబంధంగా విద్యాశాఖ సమన్వయంతో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి చౌదరి, మండల విద్యాధికారి శ్రీధర్‌రెడ్డి, స్కూల్ కాంప్లెక్ ప్రధానోపాధ్యాయుడు గిరిధర్‌రెడ్డి, లిటరసి ఫెసిలిటేటర్ సుజాతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో చదవడం అలవాటు చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్టు ప్రతి మండలానికి మోడల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తోందన్నారు. లైబ్రరీలో వివిధ రకాల కథలతో కూడిన పుస్తకాలు, పిల్లల ఆలోచన పరిధిని పెంచుతాయన్నారు. పుస్తకాలు చదవడం వలన విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలకు అడుగడుగునా అన్యాయం

నవతెలంగాణ-జైపూర్



దేశ జనాభాలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీ కులాలకు అన్యాయం జరుగుతోందని బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు వడ్డెపల్లి మనోహర్, రంగు రాజేశం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 30న జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీసీ ఐక్య సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శనివారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ కులాల వారికి హాని తలపెడుతున్న డబ్ల్యుఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్ కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల వారికి అన్యాయం జరుగుతుందని అత్యుత్తమ ఫలితాలు సాధించినా ఉద్యోగాల కల్పనలో అవకాశం దక్కకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత దేశంలో 65 శాతం జనాభా ఉన్నా అన్యాయం జరుగుతోందని, ఈ విషయంలో బీసీ కులాల వారు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరమని తెలిపారు. ఇంత జరుగుతున్నా బీసీ కులాల వారిని పట్టించుకునే పాలకులు లేకుండా పోయారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ ఐక్య సదస్సుకు జిల్లాలోని బీసీ కుల సంఘాల వారు, బీసీలు అధిక సంఖ్యంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జి మార్త మారుతి పద్మశాలి, బత్తుల శ్రీనివాస్ యాదవ్, ఆవిడపు గణేష్, పద్మశాలి మండల నాయకులు వేముల మల్లేష్, జిల్లా యువజన అధ్యక్షుడు పెద్దల శ్రీకాంత్, జంగిడి రమేష్, ముర లక్ష్మన్, కర్నె భూమన్న, తాటి కొండ శంకర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, రాజన్న పాల్గొన్నారు.

పల్లె సంస్కృతికి అద్దంపట్టేలా 'కేసీఆర్' సినిమా

నవతెలంగాణ-జన్నారం



పల్లె, తండా సాంస్కృతికి అద్దం పట్టే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివద్దిని ప్రజలకు చూపించే విధంగా కేశవ చంద్ర రామావత్ 'కేసీఆర్' సినిమా తీశారని ఆ సినిమాను ఆదరించి విజయవంతం చేయాలని సినీ నిర్మాత, హీరో రాకింగ్ రాకేష్, బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. శనివారం సినిమా ప్రమోషన్‌లో భాగంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ డైరెక్టర్ పూర్ణచందర్ నాయక్ అధ్వర్యంలో మండలంలోని రాఘవేంద్ర సినిమా హాలులో ప్రేక్షకులతో కలిసి సీనిమా వీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాకేశ్ మాట్లాడుతు ఎన్నో కష్టాలకు, పదవి త్యాగాలు, ప్రాణ త్యాగాలకు, ఉద్యమాల ద్వారా తెలంగాణ సాధన జరిగిందని, వచ్చిన తెలంగాణను ఎలా అభివృద్ధి చేసుకున్నామో సినిమాలో చూపించామన్నారు. అదే విధంగా తండాలలోని సంస్కృతి సంప్రదాయాలు, పల్లె వాతవరణం కొట్టచ్చినట్లు కనిపిస్తాయన్నారు. కేసీఆర్‌పై ప్రేమతో, అభిమానంతో సినిమా నిర్మించినట్లు పేర్కొన్నారు. అనేక మంది ప్రజలు మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కొరుకుంటున్నారని తెలిపారు. రాఘవేంద్ర సినిమా హాలులో వందరోజులు ఆడితే ఇక్కడికి మల్లి వచ్చి సినిమా వంద రోజుల పంక్షన్ చేసుకుందామన్నారు. ప్రతి ఒక్కరు సినిమాను ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిని దర్శకుడు గరుడవేగ అంజి, బుల్లితెర నటి జోర్దార్ సుజాత, సహాయకుడు రాఘవెందర్ యాదవ్, అదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, బీఆర్ఎస్ నియోజకవర్గ, మాజీ జడ్పీటీసీ, సినిమా హాలు యాజమాని ఎర్ర చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు మున్వర్ అలీ ఖాన్, భరత్‌కుమార్, సులువ జనార్దన్, ఫసల్ ఖాన్, రాజేష్ యాదవ్, సంతోష్, స్వదేశ్‌కుమార్, శ్రీనివాసగౌడ్, శంకర్, రమేశ్‌గౌడ్, పాల్గొన్నారు.

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

నవతెలంగాణ-జన్నారం



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని ఫోన్కాల్ క్లస్టర్ ఏఈఓ త్రిసంధ్య అన్నారు. శనివారం మండలంలోని బాదంపెల్లి గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చే రైతులు వరి ధాన్యంలో తప్ప, తాలు లేకుండా చూసుకోవాలన్నారు. తేమ 17 శాతం ఉండేలా చూడాలన్నారు. రైతుల పొలాల్లో హార్వెస్టింగ్ జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. హార్వెస్టింగ్ సమయంలో హార్వెస్టర్ ఫ్యాన్ ఆర్పీఎం స్పీడు 19 ఉండేలా చూసుకోవాలని దీని వలన తప్పా, తాలు రాదని అలాగే పొలాల్లో రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని, అలా కాల్చడం వలన భూమిలోని సూక్ష్మజీవులు నశించిపోతాయన్నారు. కాల్చడం వల్ల భూమి సారవంతం దెబ్బతింటుందన్నారు.

ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మందమర్రి

సత్యసాయి బాబా జన్మదిన వేడుకలను మందమర్రిలో ఘనంగా నిర్వహించారు. శనివారం సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకల సందర్భంగా సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో సింగరేణి మనోవికాస్ పాఠశాలలో స్కూల్ పిల్లలకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవ సమితి సభ్యులు స్కూల్ ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : పట్టణంలో సత్యసాయి బాబా 99వ జన్మదినం సందర్భంగా శనివారం సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం గాంధీ చౌక్‌లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్థానిక వాసవి మాత ఆలయంలో భక్తి కార్యక్రమాలు, భజన కీర్తనలు, అల్పాహార కార్యక్రమంతో ముగించారు.

బీజేపీ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట

● 26న దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయాలి



బీజేపీ అవలబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విదానాలను ఎండగడ్దామని సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్ శోభ అన్నారు. సీఐటీయు ఆధ్వర్యంలో ఈ నెల 26న నిర్వహించే దేశవ్యాప్త నిరసన కరపత్రాలను శనివారం మండల కేంద్రంలో ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది. కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతోందన్నారు. జాతీయ సహజ వనరులు, సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకోగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి నాదించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి సమ్మె హక్కులను కాలరాస్తూ 12 గంటల పని విధానం అమలులోకి తెచ్చిందన్నారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెరిగి శ్రమ దోపిడీకి హద్దే లేకుండా చేసిందన్నారు. ఈ వినాశకర చర్యలను కార్మిక వర్గం, రైతంగం, వ్యవసాయ కార్మిక సంఘం ఐక్యంగా ఎదుర్కోవాల్సిన అవసర ఉందన్నారు. నవంబర్ 25 మండల కేంద్రాల్లో, 26 జిల్లా కేంద్రాల్లో నిరసనలకు జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్-సంయుక్త కిసాన్ మోర్చా (సీఐటీయు) పిలుపు నిచ్చింది. జిల్లాలోని ప్రజలు రైతులు కార్మికులు యువత విద్యార్థులు కూలీలు సామాజిక, ప్రజా సంఘాల నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోసవ్వ, లక్ష్మి, మల్లవ్వ పాల్గొన్నారు.

మామిడిగూడెంలో సీపీఐ(ఎం) నాయకుల పర్యటన



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని మామిడిగూడెం గ్రామంలో శనివారం సీపీఐ(ఎం) నాయకులు పర్యటించారు. వారం రోజులుగా జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడంతో పాటు మెడికల్ క్యాంపును సందర్శించారు. ఈ గ్రామంలో ఐదు ఏళ్లగా అభివృద్ధి పనులు ఏమీ జరగలేదని, గత, ప్రస్తుత మాజీ ప్రజా ప్రతినిధులు తమ అక్రమ సంపాదన కోసం ఒక్క వైపు మురికి కాల్వలో మిషన్ భగీరథ పైపు లైన్ వేసి మొత్తం కాల్వను కాంక్రీట్‌తో పూడ్చి వేశారన్నారు. రెండో వైపు ఉన్న మురికి కాల్వలో మొత్తం మురుగు నీరు వెళ్ళే పరిస్థితి లేదని, దింతో మురుగు నీరు రోడ్డుపైనే ఉంటుందన్నారు. గ్రామ ప్రజలు ఐదు ఏళ్లగా కాల్వల నిర్మాణం కోసం జిల్లా, మండల అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కాల్వలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేసుకున్న వారు ఏది చెప్పితే, దానికే అధికారులు జై కొట్టడం చేశారన్నారు. వీరి పుణ్యమాని నేడు జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే అనేక మంది రోగాల బారిన పడి మరణించడం జరిగిందన్నారు. అందులో ఒక నిండు గర్భిణి కూడా ఉండటం దురదృష్టకరమని, ఇప్పటికీ ప్రజలు, చిన్న పిల్లలు సైతం రోగాల బారిన పడుతున్నారని, మానవత్వంతో ఆలోచించి ప్రజా పాలకులు, అధికారులు స్పందించి ఈ గ్రామంలో ఉన్న సమస్యలు తొందరగా పరిష్కరించాలని, లేకుంటే ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాను ముట్టడి సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు సమస్యలను కలెక్టర్‌కు ఫోన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తోటలతో అధిక లాభాలు

నవతెలంగాణ-తాండూర్

● బెల్లంపల్లి ఉద్యానవన శాఖ అధికారిణి అర్చన



బహూవార్షిక పంటల సాగులో ఆయిల్ ఫామ్ తోటల పెంపకాన్ని చేపట్టి అధిక లాభాలు పొందవచ్చునని ఉద్యానవన శాఖ అధికారి అర్చన తెలిపారు. ఆమె శనివారం ఉద్యానవన పంటల సాగు విధానం లాభ నష్టాలపై నవతెలంగాణతో మాట్లాడారు. నూనె గింజల పంటల ఉత్పాదకతను పెంచాలననే ఉద్దేశంతో ప్రభుత్వం జాతీయ నూనె గింజల ఉత్పత్తి మిషన్ ద్వారా ఆయిల్ ఫామ్ తోటల పెంపకాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూనె గింజల ఉత్పాదకను పెంచే ఉద్దేశంతో రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. పథకంలో భాగంగా ఈ సంవత్సరం రెండు లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ తోటల సాగు చేపట్టనున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఇప్పటివరకు 4500 ఎకరాలలో రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి, కాసిపేట, తాండూర్ మండలాలలో 360 ఎకరాల్లో రైతులు ఇప్పటికే సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం 400 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసే విదంగా రైతులను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ నూనె గింజలకు జాతీయంగా అంతర్జాతీయంగా డిమాండ్ ఉండడంతో ప్రభుత్వం రైతులకు రాయితీలు కల్పిస్తూ పంట సాగును ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ఉత్పత్తులను ఫుడ్ ప్రాసెసింగ్ సౌందర్య ఉత్పత్తుల పరిశ్రమలలో సబ్బులు షాంపూలు తయారీలో ఇంధనంగా ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్‌కు అంతర్జాతీయంగా డిమాండ్ ఉండడంతో సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ రైతులు ముక్కలను ఒక్కసారి నాటి సంరక్షించినట్లయితే 30 సంవత్సరాల వరకు మనకు దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ ఫామ్ పంటలలో పెట్టుబడి తక్కువగా ఉంటుందని, పంట చీడపీడల సమస్యలను తట్టుకుంటుందని తెలిపారు. తక్కువ నీటితో ఆయిల్ ఫాం సాగు చేయవచ్చునన్నారు. ఎకరా వరి సాగు చేసుకునే నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవచ్చునని తెలిపారు. రైతులకు మొదటి నాలుగు సంవత్సరాలకు ప్రభుత్వం మెయింటనెన్స్ ఖర్చులను అందిస్తుందని తెలిపారు. మొక్కల యాజమాన్యానికి ఎకరానికి 2100, అంతర పంట సాగు చేసుకున్నందుకు గాను రూ.2100 ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటలపై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. మంచిర్యాల జిల్లాలో మ్యాట్రిక్స్ కంపెనీ మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. ఒప్పందం ప్రకారం మాట్రిక్స్ కంపెనీ వారే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రస్తుత మార్కెట్‌లో ఆయిల్ ఫామ్ టన్నుకు రూ.19,000 ధర పలుకుతుందన్నారు. ఆయిల్ ఫామ్‌ఎకరానికి 6 నుండి 12 టన్నుల వరకు దిగుబడి వస్తుందని. సంవత్సరం పొడవున కాపు ఉంటుందని తెలిపారు. బోరు సౌకర్యం ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు వివరాల కోసం సంప్రదించాలని కోరారు.

నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన



నవతెలంగాణ-లక్షెట్టిపేట

నూజివీడు సీడ్స్ శ్రీ అన్నపూర్ణ ఎన్‌పీ-7373 వరి విత్తనంతో రైతులకు అధిక లాభాలు వచ్చాయని ఆ సంస్థ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో రైతు బొప్పు బాపన్న పొలంలో పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బలగం సినిమా గాయని దిగుంటి కొమురమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె జానపద గీతాలు ఆలపించి అలరించారు. అనంతరం రీజినల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ లిమిటెడ్ కొత్తగా మార్కెట్‌లోకి తీసుకొచ్చిన శ్రీ అన్నపూర్ణ ఎన్‌పీ-7373 వరి విత్తనం నాన్-లాడ్జింగ్ సూపర్ ఫైన్ రైస్ రకం ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో దీనిని సాగు చేయవచ్చని తెలిపారు. ఇతర రకాలతో పోలిస్తే, ఇది అగ్గి తెగులును అధికంగా నిరోధిస్తుందని చెప్పారు. 138-140 రోజుల మధ్య కాల వ్యవధిలో దిగుబడికి వస్తుంది. తనకు తెలిసిన రైతులు ఎకరానికి 48 బస్తాల వరకు దిగుబడి తీశారన్నారు. నాట్లు వేసిన దగ్గర్నుంచి పైరును నిశితంగా గమనిస్తున్నానని, ఎలాంటి తెగులు, దోమల బెడద లేదని అన్నారు. ఈ విత్తనాన్ని చాలా ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేసి పరిశీలించి అత్యధిక దిగుబడిని సాధించమన్నారు. వర్షం, తీవ్ర గాలి వచ్చినా ఈ పైరు పడిపోదని, కాండం చాలా బలంగా ఉంటుందని వివరించారు. ఒక్కో మొక్కకు 25 వరకు పిలకలు వచ్చాయని చెప్పారు. రైతులకే కాదు మిల్లర్లకు కూడా లాభదాయకమని, అధిక మిల్లింగ్ పర్సంటేజీ వస్తుందని చెప్పారు. ఇవి తినటానికి రుచి కరంగా బాగుంటాయని, ఆరు నెలల పాత పడే వరకు ఆగాల్సిన అవసరం లేదని చెప్పారు. నూజివీడు సీడ్స్ అనేది విత్తనాలు అమ్మి చేతులు దులుపుకుని వెళ్లే కంపెనీ కాదని, పంటను మార్కెట్‌కు తరలించేవరకు వివిధ రకాల సేవలు కూడా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ ఏరియా మేజర్ రాజబాబు, మార్కెటింగ్ ఆఫీసర్ రాజేష్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్లు వేణుగోపాల్, శిరీష్, ఇతర మార్కెటింగ్ సిబ్బంది, ఇతర విత్తనదారులు, డిస్ట్రిబ్యూటర్స్ రైతులు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో కుంరం సూరు వర్ధంతి

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో కుంరం సూరు 27వ వర్ధంతిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సాంప్రదాయం ప్రకారం డోలు వాయిద్యాలతో జెండా ఆవిష్కరణ చేసి పూలమాలలో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు కుంరం సూరు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు, రాష్ట్ర నాయకులు పెంద్రం హనుమంతు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి వెడ్మ కిషన్, నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల బాపు, కనక రాజు, మడావి అనంత రావు, మడావి వెంకటేష్, ఆత్రం మహేష్, పెంద్రం శంకర్ పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కాసిపేట



కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ ఇన్‌చార్జి చిప్ప నర్సయ్య, కార్యదర్శి దాగం మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇన్‌క్లైన్ గనిపై కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్‌ను ఫిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కోల్ కట్టింగ్ బిట్లు, బూట్లు నాణ్యమైనవి రావట్లేదని, షిఫ్టులో టెక్నీషియన్లకు హెల్పర్లను ఇవ్వాలని, హ్యాండ్ గ్లౌస్‌లు, హెల్మెట్స్ రావట్లేదని, కోల్ కట్టింగ్ డ్రిల్ల్ రాడ్స్ నాణ్యమైన వి రావట్లేదన్నారు. ఫ్యాన్ హౌస్ దగ్గర ఫ్యాన్ ఆపరేటర్ ఉండడానికి రూమ్ ఏర్పాటు చేయాలని, బైక్ షెడ్ నిర్మించాలని, బ్యాంక్ హెడ్ షెడ్ ఎక్స్‌టెన్షన్ చేయాలని, బ్లాక్ స్మిత్, వెల్డర్, దగ్గర షెడ్ నిర్మించాలని, లైన్ మెన్ కీలలు, వెంటిలేషన్‌కు వాడే బ్రాటీస్ క్లాత్, రూఫ్ సపోర్టింగ్ డబుల్ స్ట్రాప్స్ రావడం లేదన్నారు. సింగరేణిలో పని చేయని వ్యక్తుల చేతిలో ఆక్రమించుకున్న క్వాటర్స్‌ను స్వాధీనం చేసుకొని కార్మికులకు ఉండడానికి క్వార్టర్ సదుపాయాలు కల్పించాలన్నారు. చలి కోట్లు ఇవ్వాలని, మెయిన్ రోడ్డు నుండి మైన్ వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలని, లైన్ మెన్ ఫిష్ బోల్ట్స్ రావడం లేదని, అందించాలన్నారు. ఈ సమస్యలన్ని త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు . అనంతరం గని మేనేజర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బొద్దుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు కొండపల్లి నర్సయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుభాష్ చంద్రబోస్, సూరమల్ల వినయ్ కుమార్, జహిద్, దేవులపల్లి శ్రీనివాస్, మూర్తి, సాగర్, రవి, మణి కంట, తిరుపతి, లింగయ్య, శివ గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-జైపూర్



వసతి గృహంలోని వంట గదితో పాటు వండి వడ్డించే వారు వ్యక్తిగత, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని జడ్పీ సీఈఓ గణపతి సూచించారు. మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావుతో కలిసి మండల కేంద్రంలోని టీఎస్‌డబ్ల్యుఎస్ జేసీ కోటపల్లి, టీఎస్‌డబ్ల్యుఎస్ జేసీ జైపూర్ పాఠశాలను శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మెస్ కమిటీ రిజిస్టర్, డైలీ ఇషట్య రిజిష్టర్లు పరిశీలించిన ఆయన పాఠశాల విద్యార్థులతో పాటు ప్రతి రోజు ప్రిన్సిపాల్, మెస్ సూపర్‌వైజర్ సంతకాలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలకు సంబంధించిన బియ్యం నిలువలు పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందజేయాలని ఆదేశించారు. వంట వండి వడ్డించే వారితో పాటు వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆహారం వడ్డించే ముందు విద్యార్థులు శుభ్రంగా చేతులు కడుక్కోవడం కోసం సబ్బు బిల్లలు, శానిటైజర్ అందుబాటులో ఉండాలని తెలిపారు. జైపూర్ పాఠశాలలో మేను ప్రకారం ఆహారం పెట్టకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహం సంధర్శించిన ఎంపీఓ

మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ బాలుర వసతీ గృహం సంధర్శించిన మండల పంచాయతీ అధికారి శ్రీపతిబాపు రావు హాస్టల్ వార్డన్ అందుబాటులో లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ రికార్డులు అందుబాటులో లేకపోవడం సరైంది కాదని హాస్టల్ వార్డన్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిచరాదని సూచించారు.

పార్టీ నాయకులకు అండగా ఉంటాం

నవతెలంగాణ-జన్నారం



పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ అన్నారు. మండలంలోని పొన్కల్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుమ్మలరెడ్డి ప్రమాదవశాత్తు గాయ పడ్డారు. దీంతో ఆయనను జాన్సన్ నాయక్ కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, మున్వర్ అలీ ఖాన్, భరత్ కుమార్ ఫజల్ ఖాన్, ప్రభుదాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి బి వర్షిత్ పాఠశాల క్రీడా సామఖ్య(ఎస్జీఎఫ్) నెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఆసిఫాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన అండర్-17 నెట్ బాల్ పోటీల్లో వర్షిత్ ఉత్తమ ప్రతిభ కనబర్చి మహబూబ్ నగర్‌లో ఈ నెల 24, 25న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య పోటీలకు ఎంపికైన వర్షిత్‌ను ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

పారిశుద్ధ్య పనులు కొనసాగాలి

నవతెలంగాణ-జైపూర్



వసతీ గృహాల్లో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగాలని ఎంపీడీఓ సత్యనారాయణ సూచించారు. శనివారం స్థానిక కేజీబీవీ పాఠశాలను సంధర్శించిన ఆయన పాఠశాల పరిసరాలు, వంట గది, ఆహారం ధాన్యం, కూరగాయలు పరిశీలించారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థలను పరిశీలించి విద్యార్తులతో మాట్లాడారు. ఈ సంధర్బంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన రోజు వారిగా పంపిణీ చేస్తున్న ఆహారం, రుచికరమైన ఆహారం అందిస్తున్నారా..లేదా..? అని అడిగి తెలుసుకున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నేరడిగొండ



మండలంలోని లాకంపూర్ గ్రామం బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. శనివారం పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించి 27 మంది బాలికల రక్తం నమూలాను స్వీకరించారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అదే విధంగా తర్ణం గ్రామంలో కూడా వైద్య శిబిరం నిర్వహించగా గ్రామస్తులు హెచ్ఈఓ రవీందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు గంగామణి, శ్యామల, ఆశా వర్కర్ అనురాధ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవానికి ఏఎస్పీకి ఆహ్వానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నేడు జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో భారత ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు అదనపు ఎస్పీ ప్రభాకర్ రావుకు నిర్వహణ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రాల్లో నిర్వహించే రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ప్రతినిధులు జాడి ఆనందరావు, జాడి అన్నారావు, రామచందర్, రావుజి పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన పోస్టర్ల విడుదల

నవతెలంగాణ-రెబ్బెన



ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా మాల జేఏసీ ఆధ్వర్యంలో మాలల సింహగర్జన పోస్టర్లను శనివారం గోలేటిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసిఫాబాద్, మంచిర్యాల జేఏసీ చైర్మన్ తొగరి సుధాకర్ మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల గర్జన సభకు మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సొల్లు లక్ష్మి, మద్దెల సురేందర్, రాజు, పర్లపెల్లి వనజ, కృష్ణ స్వామి, కుసుమ, విజయ, జూపాక, అనిల్, ఎన్నం శ్రీనివాస్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలకు కంప్యూటర్ విరాళం

నవతెలంగాణ-నేరడిగొండ



మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన సామా అజయ్ రెడ్డి కుమారుడు విహాన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అజయ్ రెడ్డి చదువుకున్న పాఠశాలలోనే కంప్యూటర్ విరాళంగా అందించారు. అంతేకాకుండా విద్యార్థుల ప్రగతికి విద్యావాలంటీర్లు, స్కావెంజర్స్ కోసం రూ.లక్ష గ్రామ అభివృద్ధి కమిటీ తరపున జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు అందించారు. పాఠశాల తరపున హెచ్ఎం మనీలత, పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, కిషోర్ కుమార్, వెంకట్‌రాంరెడ్డి, సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన

నవతెలంగాణ-నార్నూర్

కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాన్ని కళాకారులు నిర్వహించారు. శనివారం గాదిగూడ మండలంలోని లోకారి-కే, అర్జునీ, పర్సవాడ-కే తదితర గ్రామాల్లో కళాజాత ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలపై పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఇందులో కళాజాత బృందం కోఆర్డినేటర్ గోవింద్ రావ్, శంకర్, ఆశిష్, నగేష్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నేరడిగొండ

బోథ్ నియోజవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పంపిణీ చేశారు. శనివారం ఆయన నివాసంలో మండలంలోని రాజురా గ్రామానికి చెందిన దయానంద్‌కు రూ.60వేలు, బోథ్ మండలంలోని పిప్పలదరి గ్రామానికి చెందిన ఓస దీపికకు రూ.-4,వేలు, హారికకు రూ.21వేలు, దేవ్‌రావ్‌కు రూ.19,500వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులను ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ రెడ్డి, సుధీర్ రెడ్డి ఉన్నారు.

మాజీ సర్పంచ్ అంత్యక్రియలకు ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోథ్

మండలంలోని గుట్టపక్క తాండ మాజీ సర్పంచ్ సక్కార్వాల్ సరిత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. శనివారం జరిగిన అంత్రక్రియాలకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు.మృతికి గల కారణాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ప్రగఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు పరామర్శ

మండలంలోని గుట్టపక్క తండ గ్రామ మాజీ సర్పంచ్ సరిత శనివారం మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ బాధిత కుటుంబానికి పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట నాయకులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి

నవతెలంగాణ-కుభీర్



మండలంలో ఉన్న ఆయా గ్రామాల రైతులకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు నాణ్యతతో విక్రయించాలని మండల వ్యవసాయాధికారి సారిక అన్నారు. శనివారం మండలంలోని అంతర్ని గ్రామంలోని యోగేశ్వర్ ట్రేడర్స్ దుకాణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలను సరఫరా చేయాలనీ అన్నారు. నాసిరకంగా విక్రయించినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా దుకాణంలో ఉన్న స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డు ఏర్పాటు చేసేలా చూడాలని అన్నారు. ఆమె వెంట వ్యవసాయ విస్తీరణాధికారి దుకాణ యజమాని ఉన్నారు.

మారుమూల గ్రామాల అభివృద్దే లక్ష్యం

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మారుమూల గ్రామాల అభివృద్దే నా లక్ష్యమని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండలంలోని చిన్నామియా తండా గ్రామంలో పర్యటించి, గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామానికి ప్రధాన సమస్య రోడ్డుగా గుర్తించామని, రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న చిన్నపాటి సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కానిందే రాజారాం, యువజన అధ్యక్షులు దుబ్బుల చంద్రశేఖర్, నాయకులు చిలుకూరి భూమన్న, సోము, రాములు పాల్గొన్నారు.

రైళ్లలో అక్రమ బియ్యం రవాణా చేస్తే చర్యలు

- ఆర్‌పీఎఫ్ సీఐ శ్రీనివాస్‌గౌడ్
- మూడు రోజుల వ్యవధిలో 63 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

రైళ్లలో బియ్యం అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌పీఎఫ్ సీఐ శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ డెబస్మిత సి బెనర్జీ ఆదేశాల మేరకు మూడు రోజులుగా ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ అధికారులు సంయుక్తంగా భద్రాచలం రోడ్ నుండి బల్లార్షా వెళ్తున్న ప్యాసింజర్ రైలులో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో 63 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం కాగా ఆ బియ్యాన్ని శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యుటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైళ్లలో మహారాష్ట్రకు బియ్యం అక్రమ రవాణ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గడిచిన నెల రోజుల వ్యవధిలో 123 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ రూ. 6,77,000 ఉంటుందని తెలిపారు. బియ్యం రవాణ చేస్తున్న ఎనిమిది మందిపై కేసులు నమోదు చేశామని, తరచుగా బియ్యం రవాణ చేస్తూ పట్టుబడితే వారిపై నాన్ బెయిలబల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

రైల్వేట్రాక్ దాటినా కేసులు నమోదు చేస్తాం

కాజీపేట -బల్లార్షా మార్గంలో మూడో రైల్వే లైను పనులు పూర్తయ్యిన దృష్ట్యా రైళ్లు అతి వేగంగా వెళ్తున్నాయని, ఈ క్రమంలో రైల్వే పట్టాలు దాటడం ప్రమాదకరమని సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ముఖ్యంగా పట్టణంలోని మేన్ మార్కెట్, కాపువాడ వాసులు రైల్వే ట్రాక్ దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని, ఇప్పటికే 820 మంది మీద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు ఆ వంతెన మీదుగా ప్రయాణించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని, విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

మత్తు పదార్థాల గుర్తింపుకు జాగిలాల వినియోగం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



మత్తు పదార్థాల తనిఖీకి జాగిలాలను వినియోగించారు. ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ గంగారెడ్డి నేతృత్వంలోని టీం శనివారం సాయంత్రం నిర్మల్ పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో గంజాయి, డ్రగ్స్ కోసం శునకాలతో విస్తృత తనిఖీలు చేపట్టారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్, నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు చేపడుతున్నామని డీఎస్పీ గంగారెడ్డి తెలిపారు. గంజాయి, డ్రగ్స్ సేవించిన, రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్‌తో పాటు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసిన వారి సమాచారం తెలపాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో ఇన్స్‌పెక్టర్లు ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, రామకృష్ణ, ఎస్ఐలు లింబాద్రి, రవి కుమార్, జిల్లా డాగ్ స్క్వాడ్ టీం పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఆరు వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సూర్యవంశీ సుజాత డిమాండ్ చేశారు. శనివారం దివ్యాంగులతో పాటు పింఛన్లపై ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్ తో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఆమె ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. దివ్యాంగులకు ఆరు వేల పింఛన్‌తో పాటు ఆసరా పింఛన్లను పెంచి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఏడాది కావస్తున్న ఎలాంటి చర్యలు లేవన్నారు. దివ్యాంగుల సత్తా చూపించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలపై ప్రభుత్వ నిర్లక్ష్య దొరణికి ఈనెల 26న నిజాం కళాశాలలో జరిగే సభకు దివ్యాంగులు, వృద్దులు, ఒంటరి మహిళాలు, బీడీ కార్మికులు, వితంతువులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్, వీహెచ్‌పీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ రాజ్, తుమ్మల రాజు, బాలజీ, నందేవ్, కిషన్ పాల్గొన్నారు.

ఓటమికి బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలి

నవతెలంగాణ-భైంసా



సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం చేసినచోట మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైందని, నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. మహారాష్ట్రలో ఎన్డీఏకి కూటమి భారీ ప్రభంజనం సృష్టించడంతో భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో టపాసులు పేల్చి, సంబరాలు జరుపుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ హయంలో మహారాష్ట్రలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. లడ్కి బహిన్ పథకంతో 60 సంవత్సరాల్లోపు ప్రతి ఆడపడుచుకు మహారాష్ట్రలో నెలకు రూ.1500 ఇచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనన్నారు. మహాలక్ష్మి, పథకం ఇస్తానని గద్దెనెక్కి, ఇప్పటికీ ఆడపడుచులకు ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. తెలంగాణలో ఏదో సాధించామని ఎన్నికల ప్రచారంలో తెలంగాణ మంత్రులు, ముఖ్యమంత్రి, అధికార పార్టీ నాయకులు తిరిగినా, వారి మాటలను నమ్మకుండా ప్రజలు బీజేపీ కూటమికి పట్టం కట్టారన్నారు. విజయోత్సవ సంబరాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్డా, భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రాజేష్‌బాబు, నాయకులు సోలాంకి భీమ్‌రావ్, శివాజీ పటేల్, బాజీరావ్ పటేల్, వెంగళరావ్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో గెలిచినందుకు మండలంలో సంబరాలు జరుపుకున్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ప్రధాన రోడ్డుపై టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు అరెల్లి రాజలింగం, రాజేశ్వర్ ముండే, మరప్పా రాజు, కనక తుకారాం, దేవ్ పూజే, మారుతీ పాల్గొన్నారు.

దివ్యాంగులు సవ్యాంగులతో సమానంగా రాణించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దివ్యాంగులకు ప్రోత్సహం అందిస్తే వారు కూడా సవ్యాంగులతో సమానంగా రాణించగలరని ఎంపీ గోడం నగేష్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వికలాంగుల క్రీడోత్సవాలను నిర్వహించారు. శనివారం ఇందిరా ప్రియదర్శినిలో నిర్వహించిన ఈ పోటీలకు ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హ్యాండిక్యాప్ వెల్ఫర్ సొసైటి అధ్యక్షుడు ఇమ్రాన్ ఎంపీకి పలు సమస్యలను విన్నవించారు. రాయితీ రైలుపాస్ కోసం స్థానిక రైల్వే స్టేషన్‌లో ఓ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరగా ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ డిసెంబర్ 3న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకోని దివ్యాంగుల కోసం క్రీడ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. దివ్యాంగులకు కొంచం ప్రోత్సహం అందిస్తే వారు కూడా సవ్యాంగులతో సమానంగా రాణిస్తారన్నారు. దివ్యాంగులు గతంలో 3 శాతంగా ఉండేవారని ప్రస్తుతం 5 శాతం ఉన్నారన్నారు. అలాంటి వారి కోసం క్రీడ పోటీలు శారీరక దృఢత్వం కోసం ఉపయోగపడుతాయన్నారు. అదే విధంగా దివ్యాంగుల సంఘం నాయకుల విన్నపం మేరకు త్వరలో రైల్వేపాస్ కోసం కౌంటర్‌ను ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. అదే విధంగా స్టేడియంలోని సమస్యలు కూడా తన దృష్టికి వచ్చాయన్నారు. వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని క్రీడాకారులకు స్టేడియంలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ సబిత, ఏసీడీపీఓ మిల్క, రైల్వే నాందేడ్ సలహ మండలి సభ్యులు రఘుపతి, కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్రపాల్, వికలాంగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు ఏఐటీయూసీ శిక్షణ తరగతులు

నవతెలంగాణ-నిర్మల్ టౌన్

జిల్లా నాయకులు, ముఖ్య కార్యకర్తలకు ఆదివారం ఉదయం 10 గంటలకు టీఎన్జీఓ భవన్‌లో ఏఐటీయూసీ చరిత్ర, కార్మిక చట్టాలు, తదితర అంశాలుపై శిక్షణ తరగతులు ఉంటాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ శిక్షణకు హైదరాబాద్ నుండి శిక్షకులు హాజరవుతున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు సమయానికి రావాలలని కోరారు. ఇందులో ఏఐటీయూ కార్యకర్తవ్యల గురించి తెలియజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి పాల్గొన్నారు.



రెండు కిలోల కణితిని తొలగించిన రిమ్స్ వైద్యులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



రిమ్స్ సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిలో వైద్యులు అరుదైన ఆపరేషన్ చేశారు. అంకాలజిస్ట్ జక్కుల శ్రీకాంత్, ఈఎన్టీ సర్జన్ సత్యనారాయణ, అనస్తీషియ బృందం దాదాపు గంటన్నర శ్రమించి ఓ వృద్ధురాలి మెడలో ఉన్న థైరాయిడ్ కంతిని విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ జక్కుల శ్రీకాంత్ మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణానికి చెందిన నర్సవ్వ అనే వృద్ధురాలు మెడలో థైరాయిడ్ కంతితో బాధపడుతూ నవంబర్ 11న రిమ్స్‌లో చేరారు. ముందుగా ఈఎన్టీ సర్జన్ సత్యనారాయణ పరిశీలించి, అంకాలజిస్టుకు రేఫర్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి థైరాయిడ్ కంతి ఉందని గుర్తించామని, బయట నుంచి అది 500 గ్రాములే కనిపించిందన్నారు. ఆపరేషన్ చేసి తీసే సరికి అది రెండు కిలోలు ఉందన్నారు. ప్రయివేట్‌లో ఈ ఆపరేషను లక్షలు వెచ్చించాల్సి వచ్చేదన్నారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ సూచన మేరకు ఆపరేషన్‌ను విజయవతంగా పూర్తి చేశామన్నారు. రిమ్స్‌లో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని, వాటిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కాగా సర్జరీ విజయవంతం చేసిన వైద్యులకు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అభినందనలు తెలిపారు.

పూలే జయంతి, వర్దంతులను అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ శాఖ ఆవరణలోని పూలే దంపతుల విగ్రహాల ముందు మాలి మహా సంఘం జిల్లా అధ్యక్షుడు వాడగురే విజయ్‌తో కలిసి మాట్లాడారు. 2008లో సీఎం రాజశేఖర్‌రెడ్డి జ్యోతిబాపూలే జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించారన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం 2015 నుంచి కేవలం జ్యోతిబాపూలే జయంతిని మాత్రమే అధికారికంగా నిర్వహిస్తూ వర్ధంతిని నిలిపివేసిందని తెలిపారు. నవంబర్ 28న జరిగే జ్యోతిబాపూలే, జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు. పూలే దంపతులు సామాజిక న్యాయం కోసం స్త్రీ విద్య కోసం సమ సమాజ నిర్మాణం కోసం చేసిన సేవలని యావత్ ప్రపంచానికి తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

సీఎంపై విమర్శలు చేయడం విడ్డూరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అధికారంలో ఉన్న పదేండ్లలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, కానీ ఇప్పుడు అధికారం కోల్పోయిన తరువాత కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. శనివారం ప్రజాసేవ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. త్యాగలతో సాధించిన తెలంగాణను అప్పుల తెలంగాణ మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే మహిళాలకు ఉచిత బస్సు, రెండు వందల యూనిట్ల కరెంట్, రూ.500లకే గ్యాస్ ఇవ్వడం ఇవన్నీ చేశామన్నారు. బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని కులాలకు న్యాయం చేయాలని సర్వే చేయిస్తుంటే దానిపై మాట్లాడటం సరికాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతామోననే భయంతో సీఎం, కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయంలో జరిగిన అవినీతి, కుంభకోణాలపై విచారణ జరిపించి, జైళ్లు నింపే కార్యక్రమాన్ని త్వరలో తీసుకుంటామని పేర్కొన్నారు.

మాల సింహ గర్జనను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-తాంసి

ఎస్సీ వర్గీకరణ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాల సింహగర్జన సభను విజయవంతం చేయాలని శనివారం భీంపూర్ మండలంలోని నిపాని గ్రామంలో మాల సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి గంపల అశోక్ మాల సంఘం నాయకులతో కలిసి సింహగర్జన పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల, మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్ సమానంగా కొనసాగుతున్న తరుణంలో కొంతమంది స్వార్థం కోసం ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకురావడం జరుగుతుందన్నారు. మన సత్తా ఎమిటో చూపాలంటే డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే సింహగర్జన సభను విజయవంతం చేయాలన్నారు. ఇందులో మాల సంక్షేమ సంఘం సభ్యులు మల్లెల అశోక్, వెంకటి, భగవాన్లు, ప్రశాంత్, సుదర్శన్, సంజీవ్, పంజాబ్, రమేష్, ప్రమోద్, స్వామి ఉన్నారు.

గుప్త నిధుల కలకలం



నవతెలంగాణ-బోథ్

మండలంలోని సాకెర గ్రామంలోని గుప్త నిధుల తవ్వకాలు కలకం రేపాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని పూర్వం నుంచి గుట్ట పక్కన దొడ్డి ఉన్నది. శుక్రవారం వ్యవసాయం భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతున్నారని క్షుద్ర పూజలు చేస్తున్నారని ఊరు ప్రజలు తెలిపారు. దీంతో ఆ గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వస్తున్నారన్న సమాచారం గుప్త నిధులు తవ్వేవారికి తెలియడంతో వారు అక్కడి నుంచి పారిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు. గుప్త నిధులు తవ్వేవారు మహారాష్ట్ర నుంచి వచ్చినట్టు గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

నవతెలంగాణ-బోథ్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి చెందిన సంఘటన మండలంలోని సొనాల గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. తన చేనులోంచి ఇంటికి వెళ్లేందుకు తుల మల్లయ్య(63) రోడ్డు ఎక్కాడు కాగా నిర్మల్ నుంచి మహారాష్ట్ర వెళుతున్న ప్రయివేట్ ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. దీంతో మల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.